క్లుప్తంగా

సంగీత నృత్య పాఠశాల ప్రిన్సిపాల్‌గా రవీందర్ రాజు



నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ జ్ఞానసరస్వతి సంగీత నృత్య పాఠశాల ప్రిన్సిపాల్‌గా రవీందర్ రాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ రాంకోటి త్యాగరాజ స్వామి సంగీత నృత్య కళాశాలలో కథక్ నృత్య లెక్చరర్‌గా పనిచేస్తున్న రవీందర్ రాజు పదోన్నతిపై నిజామాబాద్‌కు వచ్చారు. ఇక్కడ ప్రిన్సిపాల్‌గా పని చేసిన సరిత, పెద్దపల్లి జిల్లా మంథనికి బదిలీపై వెళ్లారు. కాగా ఇదే పాఠశాలలో సీనియర్ శిక్షకురాలిగా ఉన్న అనితను వరంగల్‌కు బదిలీ చేసినట్లు రాష్ట్ర సాంస్కృతిక శాఖ అధికారులు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తన కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారిలో 71 మందికి చెక్కులు వచ్చాయన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా దరఖాస్తు చేసుకునే వారు నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని పత్రాలు అందజేస్తే సాధ్యమైనంత వరకు సాయం అందేలా తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు న్యాలం రాజు, మాస్టర్ శంకర్, నాగోళ్ల లక్ష్మీనారాయణ, కిషోర్, రాజు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిజామాబాద్‌నాగారం: విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా శనివారం డీ–2 సెక్షన్ పరిధిలో 11 కేవీ మయూర ఫీడర్‌లో ఏబీ స్విచ్ అమర్చడానికి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్–2 ఏడీఈ తోట రాజశేఖర్ శుక్రవారం తెలిపారు. నగరంలోని ఆర్టీసీ బస్టాండ్, ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంతంలోని కాంప్లెక్స్, స్టేషన్‌రోడ్, రాష్ట్రపతిరోడ్, దేవి రోడ్డు చౌరస్తా వరకు పలు ప్రాంతాలల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

ప్రభుత్వ ఏర్పాటులో యూత్ కాంగ్రెస్ పాత్ర కీలకం



ఖలీల్‌వాడి: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో యువజన కాంగ్రెస్ ముఖ్య పాత్ర కీలమైనదని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వీక్కీ యాదవ్ అన్నారు. శుక్రవారం జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ భవన్‌లో తిరంగ్ జెండాను ఆవిష్కరించారు. యువజన కాంగ్రెస్‌తో ఒక సామాన్య కార్యకర్త కూడా ఎన్నికల ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే అవకాశం ఉంటుదన్నారు. రానున్న రోజుల్లో యువకులకు అందరికీ సముచిత న్యాయం జరిగేలా పార్టీ నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పారు. రేపటి నుంచి యువజన కాంగ్రెస్ ఎన్నికలు ప్రారంభమవుతాయన్నారు. నగర అధ్యక్షులు ప్రీతం, జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దసీర్, జిల్లా అధ్యక్ష అభ్యర్థి విపుల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బర్ధిపూర్‌లో రైతు పొలం బాట



డిచ్‌పల్లి: బర్ధిపూర్ శివారులో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలంబాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏడీఈ బాలేష్ మాట్లాడారు. రైతులు తమ మోటార్లకు 3 కేవీఏఆర్ రేటింగ్ గల కెపాసిటర్లను బిగించుకోవాలని సూచించారు. దీని వల్ల మోటార్లు చెడిపోకుండా, ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడకుండా ఉంటుందని, ఓల్టేజ్ ప్రొఫైల్ మెరుగవుతుందన్నారు. పలువురు రైతులకు 3 కేవీఏఆర్ కెపాసిటర్లను అందజేశారు. బర్ధిపూర్ ఏఈ రాజేందర్, లైన్‌మాన్ గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి



నిజామాబాద్ వీక్లీ మార్కెట్‌లోని నాగేంద్రుడి గుడి వద్ద బారులు తీరిన భక్తులు

జిల్లాలో నాగుల పంచమి వేడుకలను శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయాల వద్ద ఉన్న పాముల పుట్టల వద్దకు చేరుకుని మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టలో పాలు పోసి పాయసాలను నైవేద్యంగా సమర్పించారు. ఆయురారోగ్యాలతో ఉండాలని నాగదేవతను వేడుకున్నారు. ఇళ్ల వద్ద భర్త, పిల్లలు, సోదరులకు ఆవుపాలతో కళ్లు కడిగి దీవించారు. పలు చోట్ల ఆవుపాలను పంపిణీ చేశారు. – సాక్షి నెట్‌వర్క్



నగరంలో రేణుకా మాత ఆలయంలో పూజలు చేస్తున్న మేయర్ నీతు కిరణ్



ముబారక్‌నగర్‌లో ..



పోచమ్మ మందిరంలోని నాగేంద్రుడి పుట్టలో..



కలిగోట్ శ్రీ పుట్ట శివాలయం పుట్టలో ..



వినాయక్‌నగర్ భూలక్ష్మీమాత దేవాలయంలో ..



ధర్పల్లిలో పుట్ట వద్ద పాలు పోస్తున్న మహిళలు



సిరికొండలో..



గోకుల్ గోసేవా సమితి ఆధ్వర్యంలో పాల పంపిణీ



విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో..



ధర్మారం(బి)లో పూజలు చేస్తున్న మహిళలు

'శిక్షణ తరగతులను విజయవంతం చేయండి'



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): ఆగస్టు 16, 17, 18 వ తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద రాజకీయ శిక్షణ తరగతుల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ.. పీడీఎస్‌యూ ఏర్పడి 50 ఏళ్ల పూర్తయినట్లు తెలిపారు. విద్యార్థుల సమిష్టితత్వాన్ని పెంచి వారిని రాజకీయంగా, సాంస్కృతిక, సామాజికంగా తీర్చిదిద్దడానికి ఈ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెయూ పీడీఎస్‌యూ కార్యదర్శి జయంతి, నాయకులు ప్రిన్స్, అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): ధరణిలో భూమి నమోదు కాలేదని ఆత్మహత్య చేసుకున్న జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ గ్రామానికి చెందిన రైతు కుంట రాజేష్ మృతికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు పాట్కూరి తిరుపతిరెడ్డి ఆరోపించారు. ధరణి పోర్టల్ సమస్యలు తీరుస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 8 నెలలు గడిచినా పరిష్కారంపై తీవ్ర జాప్యం చేస్తోందని విమర్శించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



ఆకుల కొండూర్‌లోని కొమురం భీమ్ విగ్రహానికి నివాళుర్పిస్తున్న గ్రామస్తులు



చీమన్‌పల్లిలో..

జిల్లాలో పలుచోట్ల శుక్రవారం ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదివాసి పోరాట యోధుడు కుమురం భీమ్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పతాక ఆవిష్కరణ చేశారు. కుల దైవానికి పూజలు చేశారు. – సాక్షి నెట్‌వర్క్

గిరిజన సంప్రదాయానికి ప్రతీక తీజ్



ధర్పల్లి: గిరిజన సంప్రదాయానికి తీజ్ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. డీబీ తండాలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన తీజ్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు ఘన స్వాగతం పలికారు. సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల నుంచి వస్తున్న ఆచారాన్ని కొనసాగించడం అభినందనీయమన్నారు.

తెయూ క్యాంపస్‌లో ..



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్ ఆవరణలో శుక్రవారం తీజ్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి పూజలు నిర్వహించారు. బోగ్‌భండార్ నిర్వహించారు. గిరిజన విద్యార్థులు, మహిళా సిబ్బంది పాటలు పాడుతూ సాంప్రదాయ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా వర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్‌ఆరతి మాట్లాడారు. అకడమిక్ కన్సల్టెంట్ కిరణ్‌రాథోడ్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న స్వచ్ఛదనం - పచ్చదనం



జక్రాన్‌పల్లి కేజీబీవీలో మొక్కలు నాటుతున్న అధికారులు



ముదక్‌పల్లిలో పరిశీలిస్తున్న ఎంపీడీవో రాములు

సాక్షి నెట్‌వర్క్ : పారిశుధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం– పచ్చదనం నిరాటంకంగా కొనసాగుతోంది. శుక్రవారం అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. పలుచోట్ల విద్యార్థులతో కలిసి ర్యాలీలు నిర్వహించారు. పారిశుధ్యంపై కార్మికులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు



రాంపూర్ వృద్ధాశ్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న అధికారులు

'రైతును రాజును చేయడమే లక్ష్యం'



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

జక్రాన్‌పల్లి: రైతును రాజును చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం కలిగోట్‌లో గల శ్రీ పుట్ట శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటి వరకు రైతులకు రూ.లక్షన్నర లోపు రుణాలు మాఫీ చేశామన్నారు. ఆగష్టు 15లోపు కుటుంబానికి రూ.2 లక్షల లోపు రుణాలను మాఫీ చేస్తామన్నారు.రుణ మాఫీ కాని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రేషన్ కార్డు లేని రైతులకు కూడా రుణాలు మాఫీ అవుతాయన్నారు. అర్గుల్‌లో ఓ రైతు ధరణిలో భూమి ఎక్కకపోవడంతో ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. నాయకులు చిన్నారెడ్డి, నాగుల శ్రీను, రాజన్న, గంగాధర్, శ్రీనివాస్‌రెడ్డి, వీడీసీ సభ్యులు నలిమెల రవి, రాజేందర్, శోభన్, తదితరులు పాల్గొన్నారు.

'క్విట్ ఇండియా'తోనే స్వాతంత్ర్యం సాధించాం



ఖలీల్‌వాడి: క్విట్ ఇండియా ఉద్యమంతోనే స్వాతంత్ర్యం సాధించామని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను వారు ఆవిష్కరించి మాట్లాడారు. క్విట్ ఇండియా ఉద్యమం ద్వారా స్వాతంత్ర్యం లభించినా, ప్రస్తుతం బ్రిటిష్ వారి వారసులుగా దేశంలో బీజేపీ ప్రభుత్వం మతాల మధ్య చిచ్చులు పెడుతూ దేశ ప్రజల ఐక్యతను దెబ్బతీస్తుందన్నారు. సోనియా గాంధీ ఆదేశాల మేరకు జాతీయ యువజన కాంగ్రెస్‌ను కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తూ అనుబంధ సంస్థగా ప్రకటించారన్నారు. జిల్లాలోని యువజన కాంగ్రెస్ నాయకులందరికీ యువజన కాంగ్రెస్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అంతిరెడ్డి రాజా రెడ్డి, జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు వేణు రాజు, రాంభూపాల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల దళిత డిక్లరేషన్‌ను అమలు చేయాలి



మాట్లాడుతున్న బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీఆర్ శివప్రసాద్

సుభాష్‌నగర్: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల దళిత డిక్లరేషన్‌ను ప్రకటించిందని, ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడిచిందని, వెంటనే అమల్జేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీఆర్ శివ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అంబేడ్కర్ అభయహస్తం పేరుతో రూ.12 లక్షలు దళితులకు విడుదల చేయాలని, ఇల్లు లేని దళిత కుటుంబాలకు ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. మాల, మాదిగ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఏడాదికి రూ.700 కోట్ల చొప్పున కేటాయించాలన్నారు. ఇటీవల షాద్‌నగర్‌లో జరిగిన ఘటనకు సంబంధించి బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందీప్ కుమార్, ప్రతాప్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

'నాణ్యతాలోపంతో అపార్ట్‌మెంట్లు నిర్మించారు'



నిజామాబాద్‌నాగారం: ముబారక్ నగర్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌ను నాణ్యత లోపంతో బిల్డర్ నిర్మించారని అపార్ట్‌మెంట్‌వాసులు ఆరోపించారు. ఈ కారణంగా తాము ఇబ్బందులకు గురవుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ.. నాణ్యత లోపంతో నిర్మించి కారణంగా రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	160
	(కిలోకు)	లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,300	వెండి (కిలో)	85,000
22 క్యారెట్స్	66,692		


– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	25	50	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	45	60	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	35	50
బీర్నిసుకాయ	60	90	గోబిగడ్డ	25	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	50	75
వంకాయ	50	70	బీట్‌రూట్	35	60
పాలకూర	60	80	కరివేపాకు	50	70
మెంతికూర	60	80	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	80	110	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 కమిటీ కుర్రోళ్ళు (తెలుగు) - 10.50, 4.35, 7.40, 10.40
తుఫాన్(తెలుగు)- 1.50

స్క్రీన్-2 మురారి (తెలుగు) - 10.15
భవనమ్ (తెలుగు) - 1.35
కల్కి-2898 2డీ (తెలుగు) - 4.20
తుఫాన్ (తెలుగు) - 7.40
రాయన్ (తెలుగు) - 10.30

స్క్రీన్-3 మురారి-12.15, 3.40, 7.10, 10.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 డెడ్‌పూల్-3డీ(తెలుగు)-10.00,7.30
శివంభజే(తెలుగు)-1.00
కల్కి-2898 2డీ(తెలుగు)-3.45
మురారి(తెలుగు)-10.45

స్క్రీన్-2 కమిటీ కుర్రోళ్ళు(తెలుగు)- 1.00, 7.25,10.40
రాయన్(తెలుగు)- 4.15

స్క్రీన్-3 కేసు నెం.15(తెలుగు)- 11.30
పాగల్ వీఎస్ కాదల్(తెలుగు)-1.55
సింబ(తెలుగు)- 4.25
భవనమ్(తెలుగు)-7.10,10.10

స్క్రీన్ -4 కమిటీ కుర్రోళ్ళు(తెలుగు)=11.40
సంఘర్షణ(తెలుగు)-2.55
ల్యాండ్ మాఫియా(తెలుగు)-5.20
తుఫాన్(తెలుగు)- 10.40

దేవి కమిటీ కుర్రోళ్ళు (తెలుగు)- 11.15 2.15 -రాయన్ (తెలుగు)-6.15 9.15

నటరాజ్ భవనమ్- 11.00,2.00, 9.00
మురారి(తెలుగు)-6.00

విజయ్ మురారి(తెలుగు)-9.15
కల్కి-2898 2డీ -2.00,6.00,9.00

సంక్షిప్తం

సిరికొండ సొసైటీ సీఈవో సస్పెన్షన్ ?

సిరికొండ: సిరికొండ సొసైటీ సీఈవో మహ్మద్ అలీని సస్పెన్షన్ చేయాలని డీసీవో ఎస్ శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడంతో 132 మంది రైతులు రుణమాఫీకి దూరం అయ్యారు. దీనిపై డీసీవో విచారణ జరిపించారు. సీఈవో నిర్లక్ష్యం ఉందని విచారణలో తేలింది. మరొకరికి బాధ్యతలు అప్పగించాలని సొసైటీ పాలకవర్గానికి డీసీవో ఉత్తర్వుల్లో సూచించారు. ఉత్తర్వుల ప్రకారం సీఈవోను సస్పెన్షన్ చేయాలని తీర్మానించనున్నట్లు సొసైటీ చైర్మన్ గంగాధర్ తెలిపారు.

తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి

డిచ్‌పల్లి: తపాలా శాఖ ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సుస్మిత బెనర్జీ కోరారు. శుక్రవారం డిచ్‌పల్లి మండలం ఖిల్లా డిచ్‌పల్లి గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వివిధ ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన కల్పించారు. పోస్టల్ మెయిల్ ఓవర్సీస్ గోపాల్, స్నేహిత్, జీపీ కార్యదర్శి వినయ్, తదితరులు పాల్గొన్నారు.

31వ డివిజన్‌లో మరమ్మతులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని 31వ డివిజన్‌లో వర్షాలతో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టారు. పనులను డీఈ ముస్తాక్, టీపీవో సత్యనారాయణ, 31వ డివిజన్ ఇంచార్జీ మునావర్‌అలీలు పరిశీలించారు. రిటైర్డు డీఈ రషీద్, ఏఈ సలీం, తదితరులు పాల్గొన్నారు.

సుద్దపల్లిలో ఆదివాసి దినోత్సవం

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల ఆవరణలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం నిర్వహించారు. ఎరుకల గిరిజన హక్కుల ఐక్యపోరాట సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోనేరు సాయికుమార్ మాట్లాడారు. ప్రభుత్వం తక్షణం ఎరుకల కార్పొరేషన్ మంజూరు చేసి ఆదుకోవాలన్నారు.

కొనసాగిన న్యాయవాదుల ఆందోళన

ఖలీల్‌వాడి: జనగామ జిల్లా కేంద్రంలో న్యాయవాద దంపతులపై భౌతిక దాడులకు పాల్పడిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తు న్యాయవాదులు చేస్తున్న నిరసన, ఆందోళన శుక్రవారం రెండవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ మాట్లాడారు. రెండు రోజులపాటు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

బడ్జెట్‌ను సవరించి సామాన్యులకు రాయితీ ఇవ్వాలి



ఖలీల్‌వాడి: కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చౌక్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా ఇన్‌చార్జి వి. ప్రభాకర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై ఓమయ్య, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, ఐ ఎఫ్‌టీయూ జిల్లా నాయకులు శివ మాట్లాడారు. దేశ రక్షణకు, రాజ్యాంగ రక్షణకు కంకణ బద్ధులై పని చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా పని చేయడం లేదని విమర్శించారు.